సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం నవంబర్ 2023 పేజీలు 8

# అభివృద్ధికి అండగా ఉండండి..







**ఏం చేశారని కాంగ్రెస్ వాళ్లు ఓట్లడుగుతున్నారు.**

**గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చినది కేసీఆర్ ప్రభుత్వమే..**

**ఆసరా పింఛను, రైతుబంధు పెరగకపోతే మళ్లీ నన్ను గ్రామాల్లోకి రానీయొద్దు..**

**నేను వచ్చాక చేసిన పనులు నాకంటే ముందు వారు ఎందుకు చేయలేదు...**

### కమ్మర్‌పల్లి మండలంలో ప్రచార కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి..

నిజామాబాద్/ బాల్కొండ నవంబర్ 08(సూర్య న్యూస్): బి ఆర్ ఎస్ కంటే ముందు యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు గిరిజనులకు పోడు పట్టాలు ఎందుకు ఇవ్వలేకపోయాయని,వారికి పోడు పట్టాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే అని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు ఎన్నికలు రాగానే ప్రతిపక్షాలు ఓట్ల రాజకీయపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి మండలం అమీర్‌నగర్, ఇనాయత్‌నగర్, నర్సాపూర్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో మహిళలు బోనాలతో సాదర స్వాగతం పలికారు. గిరిజన మహిళలు లంబాడా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. వలగొడుగులు, డప్పుల దరువులతో మంత్రికి అఖండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. పోడు పట్టాలపై మాకంటే ముందు యాభై ఏండ్లు పాలించిన పార్టీలకు మాట్లాడే అర్హత లేదన్నారు. రైతులకు పంట పెట్టుబడి సాయం, పేదలకు ఆసరా పింఛన్లు, రైతుబీమా, ఆడబిడ్డ పెండ్లికి కళ్యాణలక్ష్మీ తదితర మానవీయ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు.మాకంటే ముందు పాలించిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు ఇలాంటి పథకాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఆ పార్టీలు ప్రజలకు ఏమి చేశాయని ఓట్లు అడుగుతున్నాయని నిలదీయాలన్నారు. రుణమాఫీ ఆగే ప్రసక్తే లేదన్నారు. రుణమాఫీ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన వెంటనే అమలు ప్రారంభమైందన్నారు. 19 వేల కోట్లకు గాను 13వేల కోట్ల రుణమాఫీ జరిగిపోయిందని, మరో మిగిలిన 6 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే మిగిలిందని, ఈ ఆరు వేల కోట్ల రుణమాఫీ కూడా అమలు జరిగి తీరుతుందన్నారు. రుణమాఫీ కాని

మిగతా 2వ పేజీ లో...

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతిమయమైనవి..





**- మద్యం, మే టీవీడిగడ్డ లో అక్రమాలు**

**అవినీతి చేసినవారికి శిక్ష తప్పదు..**

**- కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్..**

ఆర్మూర్, నవంబర్ 8 (సూర్య న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభంజనం కొనసాగుతున్నందున ఎన్నికల తర్వాత బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి నివాస గృహంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూదేశంలో ప్రధానమంత్రి మోడీ నినాదం మారుమోగుతుందన్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అనవసరంగా ప్రధాని నరేంద్ర మోడీని విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. పాకిస్తాన్ ఆహార కొరతతో అల్లాడుతూ అంతర్గతంగా పెద్ద ఎత్తున ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. దేశంలో కరోనా సమయంలో ప్రధాని మోడీ చొరవ తీసుకొని 80 కోట్ల మందికి మూడు విడుతలుగా

మిగతా 2వ పేజీ లో...

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



**పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు : సీ.పీ కల్మేశ్వర్ వెల్లడి**

నిజామాబాద్, నవంబర్ 08 (సూర్య న్యూస్) రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో భాగంగా నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలైన నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాన్సువాడ, ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్ల పరిధిలో గల 833 ప్రాంతాలలో మొత్తం 1549 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నవంబర్ 07 నాటికి రూపొందించబడిన ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 1389291 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. బదలాయింపులకు సంబంధించిన ఫారం-06 , ఫారం-08 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ఇంకనూ కొనసాగుతోందని, వాటి పరిష్కారం అనంతరం ఆయా నియోజకవర్గాలలో ఓటర్ల తుది జాబితా ఖరారవుతుందని వెల్లడించారు. ఓటర్లలో 80 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లు 17580 మంది ఉండగా, 40 శాతం పైబడి వైకల్యం కలిగిన దివ్యంగులు 23919 మంది ఉన్నారని, వీరు ఇంటి నుండే ఓటు వేసేందుకు వీలుగా ఫారం-12 (డి) పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇళ్లకు పోలింగ్ అధికారుల బృందాలు

మిగతా 2వ పేజీ లో...

# అభివృద్ధికి అండగా ఉండండి..

మిగిలిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మూడో తారీఖున కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడగానే ఇప్పుడున్న రెండు వేల రూపాయల ఆసరా పింఛను తక్షణమే మూడు వేల రూపాయలకు అటు తర్వాత ఐదేండ్లకు ఐదు వేల రూపాయలకు పెంచి అందిస్తామన్నారు. ఇప్పుడున్న పదివేల రైతుబంధును కూడా ఐదేండ్లలో పదహారు వేల రూపాయలకు పెంచి అందిస్తామన్నారు. ఈ రెండింటిని పెంచి అందివ్వకపోతే మళ్లీ ఎన్నికల నాటికి తనను గ్రామాల్లోకి రానీయొద్దని భరోసా కల్పించారు. రేషన్ షాపుల ద్వారా ఇక మీదట సన్నబియ్యమే అందిస్తామన్నారు. సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు కేసీఆర్ చేతిలో లేవన్నారు. ఇవి పువ్వు గుర్తు పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ చేతిలో ఉన్నాయన్నారు. అందుకే సిలిండర్ ధరను నరేంద్ర మోడీ 450 నుంచి 1250 వరకు పెంచి పేదల వంటింటిపై మోయలేని భారం పెట్టారన్నారు. సిలిండర్ ధర పెరుగుదలతో పేదలు పడుతున్న ఇబ్బందిని గమనించిన సీఎం కేసీఆర్ 400 కే సిలిండర్ ఇప్పించి మిగితా డబ్బులెన్నైనా సరే నరేంద్రమోడీకి కేసీఆర్ ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఆసరా పింఛను, రైతుబంధు లాంటివి రాని మహిళలకు సౌభాగ్యలక్ష్మీ పథకం తెచ్చి ప్రతీనెల రూ. 3వేలు కేసీఆర్ అందిస్తారన్నారు. భూమి లేని వారికి కూడా భూమి ఉన్న రైతులకు రైతుబీమా ఇస్తున్నట్టుగానే ఐదు లక్షల రూపాయల కేసీఆర్ బీమా పథకాన్ని తెచ్చి కేసీఆర్ అండగా నిలువనున్నారన్నారు. కాంగ్రెస్ లాగా కేసీఆర్ అడ్డగోలు హామీలు ఇవ్వబోరన్నారు. చెప్పిందే చేస్తాడన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలను ఎడాపెడా ఇచ్చి ఎల్లెంకల పడిందన్నారు. అక్కడ రైతులకు పది గంటల కరెంటు ఇస్తామని గెలిచిన తర్వాత ఐదు గంటల కరెంటు కూడా సరిగ్గా ఇవ్వకపోవడంతో రైతులు రోడ్లెక్కి ఆందోళనలు చేస్తున్నారన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ఎల్లెంకల పడ్డ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఏమి చేస్తుందో ఆలోచించాలని కోరారు. ఇనాయత్‌నగర్, అమీర్‌నగర్ మధ్య గట్టుపొడిచిన వాగు కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి గత కాంగ్రెస్ పాలకులు నిధులు ఎందుకు మంజూరు చేయించలేకపోయారని ప్రశ్నించారు. చివరకు ప్రశాంత్ రెడ్డి తో మాత్రమే బ్రిడ్జి మంజూరైందని మీకందరికీ తెలిసిందేనన్నారు. ఈ మారుమూల గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాపెట్టి పోచంపాడ్ నుంచి నీళ్లు తెచ్చి అందించింది తామేనన్నారు. ఇటువంటి గొప్ప పనులు మీ కళ్లముందు తిరిగిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎందుకు చేయలేదో ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇలా బ్రిడ్జిలు, నల్లానీళ్లు, ఇరవై నాలుగ్గంటల కరెంటు ఎందుకు ఇవ్వలేకపోయారన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే మూడు గంటల కరెంటే దిక్కవుతుందన్నారు. మళ్లీ రాత్రి పూట చేతిలో టార్చి, ముళ్లు కట్టె పట్టుకుని తోటకాడికి పోయి ఒడ్డు మీద పడుకుని కాలువలో కాళ్లు పెట్టాల్సిన భయంకరమైన రోజులు మళ్లీ వస్తాయన్నారు. ఇలాంటి మంచి పనులు చేసిన బీఆరెస్ పార్టీ వైపే న్యాయం, ధర్మం ఉంటాయన్నారు. ఆ న్యాయం, ధర్మం పక్షాన్నే ప్రజలు ఉండాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు కర్ణాటక, మహారాష్ట్రలకు వెళ్లి ఇక్కడ ఉన్న పథకాలు అక్కడ ఉన్నాయో లేదో చూసి రావాలని కోరారు. కారు ఖర్చులు, దారి ఖర్చులు తానే భరిస్తానన్నారు. చూసి వచ్చాక గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద వాస్తవాలు చెప్పాలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాస్కర్ యాదవ్,కొత్తూరు లక్ష్మారెడ్డి,జెడ్పిటిసి రాధ ఎంపిపి గౌతమి మరియు మండల,గ్రామ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

### బి అర్ ఎస్ పార్టీ లోకి జోరుగా వలసలు..

### కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి.

ఇందూరు ,నవంబర్ 9( సూర్య న్యూస్) బుధవారం నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి నివాసంలో రూరల్ నియోజకవర్గం ఆర్యానగర్ కాలనీ కి చేందిన 40 మంది యువకులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకొని బి అర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా యువత ను ఉద్దేశించి నూడా మరియు ఒలింపిక్ చైర్మన్ మాట్లాడుతూ యువత చేదు మార్గం లో వెళ్లకుండా యువత కు క్రీడల్లో క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ క్రీడాకారుల భవిష్యత్తు కు బి అర్ ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకని యువత చేదు మార్గాకు వెళ్లకుండా ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందని అన్నారు. యువత ముందుండి రూరల్ ఎం ఎల్ ఎ బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజారిటీ తో గెలిపించాలని యువత కు సూచించారు. అలాగే మన రాష్ట్ర ఐటీ మంత్రి కేటీర్ కూడా యువత చేదు మార్గాలకు వెళ్లకుండా నిజామాబాదు లో ఐటీ హబ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఈగ శ్రీనివాస్ రెడ్డి, బి అర్ ఎస్ యువ నాయకుడు సయ్యద్ నాభి,పార్టీ లో చేరిన కాలనీ యువకులు గదరి శ్యామ్ సుందర్ రెడ్డి,హరీష్ కుమార్, కీర్తి వర్ధన్ రెడ్డి, నితిన్ గౌడ్, విశాల్, మంగల్, లోకేష్, నిఖిల్, నర్సింహా, సాయి ఈశ్వర్, ఉదయ్, సాయిరాం,నంద కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతిమయమైనవి..

రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారని, మరో ఐదేళ్ల చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తామన్నారు. ప్రధాని మోడీ చొరవతో చంద్రయాన్ విజయవంతమైందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా దేశీయంగానే ఉత్పత్తులు తయారీ కావడం వలన యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఢిల్లీలో రాజ్ పత్ పేరును కర్తవ్య పత్ గా మార్చినట్లు తెలిపారు. ప్రధాని మోడీ మైనార్టీ మహిళలకు సంబంధించిన తలాక్, 370 నీ రద్దు చేసినట్లు చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిమయమైన పార్టీలన్నారు. కాంగ్రెస్ అవినీతి, అక్రమాలు దేశ ప్రజలందరికీ తెలుసు అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని, ఆర్మూర్ లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి విజయం ఖత్యం మన్నారు. రాకేష్ రెడ్డి పెద్ద మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మద్యం కేసులో మాజీ ఎంపీ కవిత తప్పు చేస్తే శిక్ష అనుభవించడం ఖాయమన్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన విషయంలో నాణ్యత లోపం, అవినీతి అక్రమాలు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదన్నారు. బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పదవీకాలం పూర్తి కావడంతో కేంద్ర అధిష్టానం కొత్త అధ్యక్షుని నియమించినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి గంగారెడ్డి, బిజెపి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి అల్జాపూర్ శ్రీనివాస్, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పెద్దల గంగారెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

వెళ్లి పూర్తి పారదర్శకంగా వీడియో చిత్రీకరణ నడుమ వారి ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తాయని, సీక్రెట్ ఓటింగ్ కోసం ఓటింగ్ కంపార్ట్ మెంట్ ను కూడా ఏర్పాటు చేస్తారని అన్నారు. ఇప్పటివరకు సీనియర్ సిటిజన్లకు సంబంధించి 889 మంది, దివ్యంగులకు సంబంధించి 858 మంది ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఫారం-12 (డి) సమర్పించారని తెలిపారు. అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే 13 శాఖల ఉద్యోగులకు సైతం పోస్టల్ బ్యాలెట్ వెసులుబాటు కల్పించడం జరిగిందని, దీనిని వినియోగించదల్చిన వారికి ఈ నెల 08 వ తేదీ వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో ఫారం-12 (డి) అందించే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు నిర్దేశించిన తేదీలలో ఆర్.ఓ కార్యాలయాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ కల్పించబడదని స్పష్టం చేశారు.జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా ఇప్పటికే మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజకవర్గ కేంద్రాలకు ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)లను తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల సంఖ్య కంటే 25 శాతం అదనంగా (రిజర్వు) బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను 1934 చొప్పున కేటాయించడం జరిగిందని, వి.వి.ప్యాట్లు 40 శాతం అదనంగా కలుపుకుని మొత్తం 2166 పంపించామని వివరించారు. నామినేషనలకు సంబంధించి ఈ నెల 7 వ తేదీ వరకు జిల్లాలో అన్ని సెగ్మెంట్లను కలుపుకుని 34 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన మీదట ఈ నెల 15 వ తేదీన ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఖరారు కానున్నారని, వారికి గుర్తులను కేటాయించి ఈ.వీ.ఎం ల రెండవ విడత ర్యాండమైజేషన్ చేపట్టి కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం రెవెన్యూ డివిజన్ల వారీగా ఇప్పటికే పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పి.ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించామని తెలిపారు. పీ.ఓలు 1778 మంది, ఏ.పీ.ఓలు 1774 , ఓ.పీ.ఓలు 3599 లు కలుపుకుని మొత్తం 7151 మందిని పోలింగ్ విధుల కోసం ర్యాండమైజేషన్ ద్వారా బాధ్యతలు కేటాయించామని తెలిపారు.ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు, ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షించేందుకు వీలుగా 218 సెక్టార్లను ఏర్పాటు చేస్తూ ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను నియమించామని, అనునిత్యం 24 గంటల పాటు ఈ బృందాలు నిఘా ఉంచుతాయని అన్నారు. నిఘా బృందాల పనితీరును కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించేందుకు వీలుగా అత్యాధునిక సాంకేతికతో కూడిన పీ.టీ.జెడ్ కెమెరాలను నిఘా బృందాల వాహనాలకు అమర్చడం జరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నాలుగు అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు, ఆరు అంతర్ జిల్లా చెక్ పోస్టుల వద్ద కూడా సి.సి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. తనిఖీల సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు రూ. 8940799 విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, రూ. 3.80 కోట్ల నగదు, రూ. 78.45 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన నగదులో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపిన మీదట సరైన ఆధారాలు ఉన్న వారికి రూ. 2.39 కోట్ల నగదును తిరిగి ఇవ్వడం జరిగిందన్నారు. రూ. పది లక్షల పైచిలుకు పట్టుబడిన నగదుకు సంబంధించి రూ. 1.04 కోట్ల పైచిలుకు నగదును ఐ.టీ శాఖ అధికారులకు అప్పగించామని తెలిపారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాల కోసం సువిధ యాప్ ద్వారా 805 దరఖాస్తులు రాగా, 653 దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేశామని అన్నారు. సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ, కంట్రోల్ రూంలకు వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతోందన్నారు.

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా వ్యాప్తంగా 260 మంది రౌడీషీట్ కలిగిన వారిని, 41 మంది కమ్యూనల్ రౌడీలను బైండోవర్ చేశామని తెలిపారు. అలాగే 2018, 2019 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కేసులు నమోదైన వారిలో 266 మందిని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసులు నమోదైన 184 మందిని కూడా బైండోవర్ చేశామన్నారు. లైసెన్సులు కలిగిన 69 ఆయుధాలను డిపాజిట్ చేయించామని, బ్యాంకులకు భద్రతా దృష్ట్యా 23 తుపాకుల వినియోగానికి మాత్రమే అనుమతించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా 750 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటారని, మరో 9 కంపెనీల కేంద్ర బలగాలను జిల్లాకు కేటాయించారని, వీరిలో ఇప్పటికే మూడు కంపెనీల బలగాలు జిల్లాకు చేరుకున్నాయని సీ.పీ తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను నియమిస్తామని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఇప్పటివరకు పది కేసులు నమోదయ్యాయని వివరించారు. అనుమతి లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం, గడువు ముగిసిన తరువాత కూడా ప్రచారం కొనసాగించడం, నిర్ణీత వేళలను దాటి మైకులను వినియోగించడం వంటి వాటిని గుర్తించి కేసులు నమోదు చేశామని తెలిపారు. విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, అదనపు డీ.సీ.పీ జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ప్రొద్దుటూరి అపార్ట్ మెంట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక.



కలెక్టరేట్ ,నవంబర్ 8 (సూర్యా న్యూస్)నిజామాబాద్ నగరంలోని గంగస్థాన్ ఫేజ్-2లోని ప్రొద్దుటూరి ల్యాండ్ మార్క్ అపార్ట్ మెంట్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీకి అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ గోస్కొండ్ సాయి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పుల్లెల అశోక్ బాబు, కోశాధికారిగా గోపిశెట్టి ప్రభాకర్, ఉపాధ్యక్షునిగా రవి కుమార్ ను ఎన్నుకున్నారు. అలాగే ముగ్గురిని గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పూర్వ కమిటీ ప్రతినిధులు రవీందర్, గంగాధర్ తో పాటు అపార్ట్మెంట్ సభ్యులు కాశిరెడ్డి, లడ్డు శంకర్, శ్రీనివాస్ గౌడ్, మురళీ, సూరన్నగారి నర్సాగౌడ్, సంపత్ రెడ్డి, సాయిలు, అందె సాయిలు, నీల కంఠం తదితరులు పాల్గొన్నారు. మంగళవారం రాత్రి నిర్వహించిన అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో రెండేళ్ల కాల పరిమితికి ఈ ఎన్నికలు నిర్వహించారు.

# మోడీ ఫాసిస్టు, కేసీఆర్ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.






కలెక్టరేట్, నవంబర్ 8 (సూర్య న్యూస్)భూమి కోసం భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, కార్మిక వర్గ హక్కుల కోసం, సామ్యవాద స్థాపన లక్ష్యంతో పోరాడి అసువులు బాసిన అమర వీరుల సంస్మరణ సభ %ఙా×(మీ%) ప్రజాపంథా నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్ కోటగల్లిలో జరిగింది.

ఈ సభకు పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అధ్యక్షత వహించారు. ముందుగా అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి నివాళి అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా %ఙా×(మీ%) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు ఉద్యమం త్యాగాలతో పునీతమైందన్నారు. వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో, గోదావరి లోయ పోరాటంలో పీడిత ప్రజల విముక్తి కోసం ఎంతోమంది పోరాట యోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ముఖ్యంగా ప్రజాపంథా కోసం జీవితాలను త్యాగంచేసి పోరాడిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, పోట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, దొరన్న, లింగన్న, ఎల్లన్న, సావలం సాయిలన్న, జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వేములపల్లి కిరణ్ కుమార్ లాంటి వారు ఎందరో అమరులయ్యారన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజలను వర్గ పోరాటాలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన దేశం పెట్టుబడిదారు దేశంగా మారిందన్నారు. ప్రజా ఉద్యమాల మీద, ప్రజాస్వామిక హక్కుల మీద రాజ్యం దాడి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు రూపం తీసుకున్నదన్నారు. మతాన్ని రెచ్చగొట్టి ఉన్మాదాన్ని చిమ్ముతున్నదన్నారు. కేసీఆర్ సర్కారు మోడీ ప్రభుత్వానికి జూనియర్ భాగస్వామిగా మారిందన్నారు. కెసిఆర్, మోడీ ప్రభుత్వాల నియంతృత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి, పోరాటాల వైపు పయనింప చేయాలన్నారు. అదే అమరవీరులకు నిజమైన నివాళి అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో %ఙా× మీ% ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎం వెంకన్న, %జూజ% జిల్లా కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, %ూాై% జిల్లా కార్యదర్శి సంధ్యారాణి, %ూణూఖ% జిల్లా కార్యదర్శి గణేష్, నగర అధ్యక్షుడు అషర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు కిరణ్, నారాయణ, లక్ష్మీ, సాయిబాబా, సుమలత, అమూల్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య లీల!

పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్యవరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

స చ తేనైవ నామ్నా తు కృష్ణో వై దామ బంధనాత్
గోష్ఠే దామోదర ఇతి గోపీభిః పరిగీయత

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లను 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

కన్నీటి పర్యంతమైన కృష్ణుడు

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు. కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు. యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది.

## అభ్యాస నిష్ఠతోనే ఆధ్యాత్మిక పరిమళం!

అభ్యాసమంటే ఉద్దేశపూర్వకంగా, నియమబద్ధంగా పదేపదే చేసే ప్రయత్నం. మనిషి జీవితం సంస్కృతి, నాగరికతలతో నిర్మితమయ్యేది కాబట్టి, మారే వ్యావహారిక విలువలను, సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అలవరచుకొని సమర్థ జీవనం గడపవలసి ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఈ మార్పుల వేగం పెరుగుతుండటం వల్ల వాటికి అనుగుణంగా మనిషి తన అభ్యాస నేర్పునూ పెంచుకోవలసి వుంటుంది. ప్రాతఃకాలంలో చేసే అభ్యాసం అనతికాలంలో సత్ఫలితాన్నిస్తుందన్నది అనుభవజ్ఞుల మాట. ఇతర జీవులలో సహజాతాల పాత్ర ఎక్కువకానీ, మనిషి జీవనంలో అభ్యాసానిదే ప్రధానపాత్ర. అది ఐహిక విషయమైనా, ఆముష్మిక విషయమైనా. సాధారణంగా ఐహిక విషయాలలో ఒకటి నేర్చుకొనడానికి చేసే చక్రీయకృషిని 'అభ్యాసం' అంటాం. ఆముష్మికాంశాలలో ఒక దిశలో స్వభావగతంగా ఎదగడానికి చక్రీయంగాగానీ, నిరంతరంగాగానీ చేసే కృషిని 'సాధన' అంటాం. ఏదేని విషయాన్ని నేర్చుకొనడంలో, నేర్చుకొన్నది దోషాలు తొలగి బలపడటంలో, బలపడింది అవగాహనలో వికసించడంలో, అట్లా వికసించింది మన స్వభావంగా మారడంలో 'అభ్యాసమే' కీలక ఉతమై నిలుస్తుంది. అప్పుడు మనం నేర్చుకొన్నది సందర్భోచితంగా, సహజంగా, సమర్థంగా, అప్రయత్న ప్రవర్తనగా ప్రకటితమవుతుంది. 'అభ్యాసం కూసు విద్య' అన్న నానుడికి అసలు అర్థం ఇదే. ఇంగ్లిషులో దీన్నే 'సెకండ నేచర్' అంటారు.అభ్యాసానికి ముందు నిర్ధారిత విషయ పరిజ్ఞానం, ప్రయోగ మార్గదర్శనం అనుభవజ్ఞులైన గురువుల నుండి తప్పనిసరిగా పొందవలసిందే. లేకుంటే కృషి సరైన దిశలో సాగక సత్ఫలితాలకు బదులు దుష్ఫలితాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే అంటారు మనవాళ్ళు, 'గురువు లేని విద్య గుడ్డివిద్య' అని. సాధారణంగా అభ్యాస స్థాయి వ్యక్తి వయసు, మానసిక పరిణతి, పట్టుదలపైన ఆధారపడి ఉంటుంది. మనకు అందే, మనం పొందే ప్రేరణాబలం వాటి పరిమితులను కొంతవరకు చెరుపగలుగుతుంది. అభ్యాసం కుంటుబడకుండా సవ్యంగా, సబలంగా సాగడానికి తదనుకూలమైన ఆహార అలవాట్లు, పరిసరాలు, సాంగత్యం వంటివీ అత్యవసరం. ఈ విషయంలో జాగ్రత్తపడకుంటే తగు స్థాయి ఫలితాలు సంప్రాప్తించకపోగా, వైఫల్యమూ ఎదురవవచ్చు. అభ్యాస నాణ్యతను, ఉన్నతిని నిర్ణయించే ఇంకొక అతి ముఖ్యమైన విషయం 'అభ్యాసకుడి వైఖరి' (ఆటిట్యూడ్). ఇది స్వార్థపూరితమైతే అభ్యాసం తీవ్ర ఏకాగ్రతతో సాగినా, ఆశించిన ఫలం సంపూర్ణంగా లభించినా, ఆ ఫల వినియోగం పరహితాన్ని మరచి అహంకారంతో, అత్యాశతో, భయక్రోధాదులతో సాగి పాపాన్ని మూటకడుతుంది. పర్యవసానంగా అది సాధకుని వినాశనానికే దారితీస్తుంది. ఒకవేళ ఈ వైఖరి పరహితార్థమైందైతే ఆ ఫల వినియోగం సకల సజ్జన సుఖాపేక్షతో, ప్రేమ, సంతోషం, తృప్తి వంటివాటితో సాగి పుణ్యాన్ని మోసుకొస్తుంది. ఈ నిస్వార్థ వైఖరే నిరంతరం అంతఃప్రేరణగా ప్రజ్వలిస్తూ అభ్యాసాన్ని పవిత్రనిష్ఠగా, నిరవధికంగా కొనసాగింపజేస్తుంది. అలాంటి అభ్యాసమే జీవన కౌశలాలను పదునుపరచి, మూల్యాలను మెరుగుపరచి, సమర్థతతో సమాజంలో ఆదర్శప్రాయునిగా నిలిపి, అనుభూతిలో సంతృప్తిని నింపి, సంస్కారాలకు పుణ్యబలాన్నిచ్చి జన్మను సార్థకం చేస్తుంది. మన జీవన విధానంలోకానీ, పలు రకాల అభ్యాసాలలోకానీ ఆధ్యాత్మిక ప్రభను అంటే ప్రకృతిపట్ల, సమాజం పట్ల, వాటి శాసనసూత్రమైన ఈశ్వర శక్తిపట్ల ఆర్ద్ర, అభేద, ఆత్మీయ, అనన్య భావనను ప్రతిష్ఠింపజేయాలి. దీంతో దక్కే ఏ ఫలాన్నైనా 'ఈశ్వర ప్రసాదం'గా స్వీకరించినప్పుడు జీవితమే కర్మయోగమవుతుంది. ఏ కర్మాసక్తులూ కట్టు బిగించవు. అప్పుడు జీవితం 'మోక్ష పథగామి'గానూ సాగుతుంది. అభ్యాస జీవనాన్ని ఇలా ఆధ్యాత్మిక పరిమళంతో నింపుకోవడం ద్వారా భౌతిక జీవనాన్ని ధర్మబద్ధంగా సంపన్నమయం చేసుకోగలం. ఫలితంగా పుణ్యగంధాల ఆత్మానందంతో మానవజన్మ ధన్యమవుతుంది.

## ఏది మోక్షం? ఏది లక్ష్యం?

ఒక గురువు తన శిష్యులతో అరణ్యమార్గాన వెళ్తుండగా ఒక నదిని దాటవలసి వచ్చింది. అదే సమయంలో నదిని దాట లేక ఒక యవ్వనవతి ఆ శిష్యుల సహాయాన్ని అర్థించింది. అందరూ నిరాకరించినా, ఒక శిష్యుడు మాత్రం ఆమెను ఎత్తుకుని నది దాటించి, కిందకు దించాడు. తర్వాత ఆమె దారిన ఆమె వెళ్లిపోయింది. రాత్రి ఒక అనుకూలమైన చోట విశ్రమించిన తర్వాత శిష్యులంతా ఆ గురువు దగ్గరకు వచ్చి, 'మనమంతా బ్రహ్మచర్యం పాటిస్తున్నాం కదా, ఆ శిష్యుడు స్త్రీని ఎత్తుకొని నది దాటించాడు..' అని ఫిర్యాదు చేశారు. దానికి గురువు 'ఆ శిష్యుడు ఆ స్త్రీని అక్కడే దించి వేశాడు. కానీ, మీరంతా ఇంకా ఆమెను మీ మనసులో మోస్తూనే ఉన్నారు' అన్నాడు. 'అష్టావక్ర గీత'లో జనకునితో అష్టావక్రుడు.. 'ఓ రాజా! దేహం కంటే ఆత్మ వేరని విచారించి తెలుసుకుని, నీ ఆత్మపైనే మనసును ఎల్లవేళలా లగ్నం చేసినట్లయితే నువ్వు సుఖశాంతులను పొందుతావు. ఎంతవరకు నీలోని 'చిజ్జడగ్రంథి' నాశనం కాలేదో అంటే పరస్పరా ధ్యాస నాశనం కాలేదో, అంతవరకు బంధమున్నట్లే..' అన్నాడు. 'బంధం పెనవేసుకుని ఉండటమే' మోక్షరాహిత్యం.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేవంత్ రెడ్డి బర్త్ డే సంబరాలు...



నిజామాబాద్ టౌన్, నవంబర్ 8 (సూర్య న్యూస్) బుధవారం పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ కాంగ్రెస్ భవన్ నందు యూత్ కాంగ్రెస్ మరియు నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చిన్న కార్యకర్త స్థాయి నుండి ఎంతో కృషితో కష్టపడి పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఈరోజు రేవంత్ రెడ్డి గారు పిసిసి అధ్యక్షులు అయ్యారని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అండగా ఉంటూ ధైర్యాన్ని నింపిన నాయకుడని, రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ మరెన్నో పదవులు చేకూరాలని వారు అన్నారు. నవంబర్ 30వ తేదీలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామర్తి గోపి , %చీూఖ×% జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, %చీూఖ×% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, కార్పొరేటర్ ఘుడుగు రోహిత్ ,నరాల నిహాల్, చింటూ, శోభన్, ఆవీణ్, వహీద్, వినోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీలో చేరిన రాజంపేట మండల యువకులు.

రాజంపేట నవంబర్ 8 సూర్య న్యూస్ రాజంపేట మండలంలోని పలు గ్రామాల యువకులు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం బీజేపీలో చేరారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి చేసిన పలు సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నామన్నారు. నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు ప్రచారం నిర్వహిస్తామన్నారు.

### ప్రధాని నరేంద్రమోదీ కి వీడ్కోలు పలికిన స్వామి యాదవ్..



కలెక్టరేట్ ,నవంబర్ 8 (సూర్య న్యూస్)భాగ్యనగర్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి ల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇందూరు జిల్లా సీనియర్ బిజెపి కార్యకర్త ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ని కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, కేవలం బీజేపీ లో మాత్రమే సామాన్య కార్యకర్తలకు ఇలాంటి అవకాశం లభిస్తుందన్నారు, ప్రధానమంత్రి కి ధన్యవాదాలు తెలిపానని, వారు కూడా బాగా పని చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించినట్లు తెలిపారు.

# బాల్కొండ "అడ్డా"గా గంజాయి వ్యాపారం : ఎంపి అరవింద్





### రౌడీ, బెదిరింపు రాజకీయాలకు స్వస్తి పలకండి

### లక్షల కోట్ల ప్రజాధనం వృదా

బింగల్,నవంబర్ 8(సూర్య న్యూస్)బాల్కొండ నియోజకవర్గం గంజాయి అడ్డ గా మారిందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఆరోపించారు. బుధవారం బాల్కొండ బిజెపి పార్టీ అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ భీమ్‌గల్ ఎంపిడిఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. రాష్టాన్ని తాగుబోతుల రాష్టంగా ముఖ్యమంత్రి మారిస్తే బాల్కొండ ను గంజాయి కి అడ్డాగా మార్చారని ఎంపీ ఆరోపించారు. బాల్కొండ లో అవినీతి, అహంకారం రాజ్యం ఎలుతుందని అన్నారు. బెదిరింపులు, భూకబ్జాలు, నీచమైన రాజకీయాలు ప్రోత్సహిస్తున్న వారిని ప్రజలు ఇంటికి పంపించాలని ప్రజలకు సూచించారు. మంచి కి మారుపేరు అయిన ఏలేటి అన్నపూర్ణమ్మ ను బాల్కొండ నియోజకవర్గం ప్రజలు గెలిపించకపొతే చారిత్రక తప్పిదం చేసిన వారవుతారని పేర్కొన్నారు. బీజేపీ గెలిస్తే రైతులు పండించిన వారిని ఎలాంటి కోతలు లేకుండా కల్లాల నుండే నేరుగా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్టంలో బీజేపీ అధికారం లోకి రాగానే బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తామని తెలిపారు. బీసీ లకు బీజేపీ ఇచ్చిన ప్రాధాన్యత కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదో ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఏడు నియోజకవర్గాల్లో ఒక్క బీసీ టికెట్ ఇవ్వలేదని, బీఆర్ఎస్ కేవలం ఒకే టికెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. బీజేపీ సామాజిక సమ న్యాయం ద్వార బీసీ లకు 42, మహిళలకు 30 శాతం సీట్లు కేటాయించిన సంగతి గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తనకు తానుగా మేధావి అని ప్రకటించుకుని కట్టిన ప్రాజెక్ట్ లు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని ఎంపీ అరవింద్ ఆరోపించారు. ప్రాజెక్ట్ లు నాసిరకంగా కట్టడం వల్లనే నేడు లక్షల కోట్ల ప్రజాధనం వృధాగా పోతుందన్నారు. బీజేపీ కి గ్రాప్ పెంచేందుకే నేను జగిత్యాల జిల్లా నుండి పోటీ చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. నేను కోరట్ల నుండి పోటీ చేసినా, బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాదు నుండి పోటీ చేసినా లోకల్ అని పేర్కొన్నారు. చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ను గెలిపించాలని కోరారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏలేటి అన్నపూర్ణమ్మ నామినేషన్ వేసిన సందర్భంగా భీంగల్ లో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బడా భీంగల్ రోడ్డు లోని సుభాష్ విగ్రహం నుండి నందిగల్లీ మీదుగా ముచ్కూర్ చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. మహిళలు ర్యాలీ కి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి వచ్చిన బీజేపీ కార్యాకర్తలతో భీంగల్ కాషాయమయం అయ్యింది. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు బండారు లక్ష్మణ్, మండల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి వలసలు





### బీఆర్ఎస్ పార్టీలోకి జోరుగా పెరుగుతున్న వలసలు..

### నిజామాబాద్ మండలం సారంగాపూర్ చెందిన, మహిళా సంఘాల సభ్యులు 100 కుటుంబాలు గులాబీ కండువా కప్పుకున్నరు

### కంజర్ గ్రామానికి చెందిన 22 మంది యువకులు కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి గులాబీ గూటికి చేరినారు

### కండువా కప్పి పార్టీకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన బాజిరెడ్డి గోవర్దన్...

నిజామాబాద్, నవంబర్ 8 (సూర్యా న్యూస్)బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి నివాసంలో బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో మండల అధ్యక్షులు మీసాల మధుకర్ రావు మరియు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు 100 మంది కుటుంబాలు, మరియు కంజర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 22 మంది యువకులు కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు చేరిన వారికి పార్టీ కండువా వేసి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో పేదలెదుర్కొన్న కష్టాలు.. నేడు టీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలందరికీ తెలుసన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా అమలు కాని రైతుబంధు, దళితబంధు, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేస్తున్నాయన్నారు. ఈ పథకాలనే కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. రాష్ట్రానికొచ్చిన మోదీ ఇక్కడి అభివృద్ధిని చూడాలని కోరారు. అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలందరి ఆదరణ పొందుతున్న బీఆర్ఎస్‌లో అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు చేరుతున్నట్లు తెలిపారు.

## కేసీఆర్ పై ముదిరాజ్ బిడ్డ నామినేషన్



కామారెడ్డి, నవంబర్ 08, సూర్య :తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగి అతి ఎక్కువ ఓటు బ్యాంకును కలిగిన ముదిరాజులకు కేసీఆర్ ఏ ఒక్క అసెంబ్లీ స్థానం నుండి సీటు కేటాయించకపోవడంతో కామారెడ్డి నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం నుండి ముదిరాజ్ ల తరుపున ఇండిపెండెంట్ అభ్యర్థిగాముదిరాజ్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీ నాగరాజ్ ముదిరాజ్ బుధవారం కామారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామ నివాసి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీ లకు 20 శాతం మాత్రమే సీట్లు కేటాయించి బీసీలకు అన్యాయం చేసిన కేసీఆర్ ప్రభుత్వం, అలాగే 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ లకు ఒక్క టిక్కెట్ కూడా కేటాయించకుండా తీవ్రంగా అవమానించిన కెసిఆర్ కి ఈ ఎన్నికల్లో ముదిరాజ్ ల సత్తా చూపెట్టి కామారెడ్డి గడ్డ నుండే ఓటమి చెందేలా చేస్తాం అని అన్నారు. మరో రెండు రోజుల్లో ఇంకో 50 నామినేషన్లు వెయిస్తామని అన్నారు. అంతేకాకుండా కుల సంఘాల సమ్మేళనాల పేరుతో మీటింగ్ లు పెట్టి జనాలని పోగు చేసినంత మాత్రాన ఓట్లు పడవని, క్షేత్ర స్థాయిలో కేసీఆర్ ఓటమి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మఠం విజయ్ కుమార్, ఎలారెడ్డి అభ్యర్థి మహేష్, రాష్ట్ర నాయకులు నీరడి ఆంజనేయులు, కొండ సాయిలు, సాయి కృష్ణ, రాజేందర్, నవీన్, రాజు, ప్రవీణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ పై ముదిరాజ్ బిడ్డ నామినేషన్



కామారెడ్డి, నవంబర్ 08, సూర్య :తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగి అతి ఎక్కువ ఓటు బ్యాంకును కలిగిన ముదిరాజులకు కేసీఆర్ ఏ ఒక్క అసెంబ్లీ స్థానం నుండి సీటు కేటాయించకపోవడంతో కామారెడ్డి నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం నుండి ముదిరాజ్ ల తరుపున ఇండిపెండెంట్ అభ్యర్థిగాముదిరాజ్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీల నాగరాజ్ ముదిరాజ్ బుధవారం కామారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామ నివాసి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీ లకు 20 శాతం మాత్రమే సీట్లు కేటాయించి బీసీలకు అన్యాయం చేసిన కేసీఆర్ ప్రభుత్వం, అలాగే 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ లకు ఒక్క టిక్కెట్ కూడా కేటాయించకుండా తీవ్రంగా అవమానించిన కెసిఆర్ కి ఈ ఎన్నికల్లో ముదిరాజ్ ల సత్తా చూపెట్టి కామారెడ్డి గడ్డ నుండే ఓటమి చెందేలా చేస్తాం అని అన్నారు. మరో రెండు రోజుల్లో ఇంకో 50 నామినేషన్లు వెయిస్తామని అన్నారు. అంతేకాకుండా కుల సంఘాల సమ్మేళనాల పేరుతో మీటింగ్ లు పెట్టి జనాలని పోగు చేసినంత మాత్రాన ఓట్లు పడవని, క్షేత్ర స్థాయిలో కేసీఆర్ ఓటమి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మఠం విజయ్ కుమార్, ఎలారెడ్డి అభ్యర్థి మహేష్, రాష్ట్ర నాయకులు నీరడి ఆంజనేయులు, కొండ సాయిలు, సాయి కృష్ణ, రాజేందర్, నవీన్, రాజు, ప్రవీణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు

# దళితులకు స్వర్ణయుగం





**-కేసీఆర్ దళిత పక్షపాతి**

**మాల, మాదిగల అభ్యున్నతికి పెద్ద పీట**

**-దళితబంధు ప్రపంచంలోనే అద్భుత పథకం**

**-ఎస్ సీ సోదరుల ఆత్మగౌరవం ఉట్టిపడేలా కమ్యూనిటీ హాళ్లు**

**-అత్యాధునిక హంగులతో ఫంక్షన్ హాళ్లు**

**-మళ్లీ నన్ను దీవించండి**

**-జీవితాంతం మీకండగా నిలుస్తా**

**-దళిత కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి**

ఆర్మూర్ , నవంబర్8 (సూర్య న్యూస్):-బీఆర్ఎస్ పాలన దళితులకు స్వర్ణయుగమని ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు.నందిపేట్ మండల కేంద్రంలో బుధవారం 'జీవనన్న ఎస్ సీ ఫంక్షన్ హాల్' లో జరిగిన నందిపేట్ మండల దళిత కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూకేసీఆర్ ను దళిత పక్షపాతిగా అభివర్ణించారు.అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ సర్కారు పాలన సాగుతోందన్నారు.రాష్ట్రంలో మాల, మాదిగల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రావడానికి ముందు పదేండ్లు వేరే పార్టీ పాలించింది. ఆ పదేండ్లలో దళితుల అభివృద్ధికి వారు పెట్టిన ఖర్చు కేవలం రూ.16 వేల కోట్లు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది బడ్జెట్‌ను కూడా కలుపుకుంటే ఈ పదేండ్లలో దళితుల అభివృద్ధి కోసం పెట్టిన డబ్బు రూ.1,25,068 కోట్లు. ఇవి కాగ్ ఇచ్చిన గణాంకాలు. ఈ వివరాలు గవర్నమెంట్ పోర్టల్‌లో కూడా ఉన్నాయి. ఎవరైనా సరే పోల్చి చూసుకోవచ్చు. దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా రూ.10 లక్షల చొప్పున ఇచ్చే దళిత బంధును తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఇది నిజం గా దళితుల అభివృద్ధికి, వారి ఆర్థిక అభ్యున్నతికి దోహదపడే కార్యక్రమం. మన రాష్ట్రంలో ఇప్పటివరకు 50 వేల మందికి దళితబంధు అందింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 1.25 లక్షల మందికి ఈ ప్రయోజనాలు అందనున్నాయి.

ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా రాష్ట్ర ప్రధాన కార్యాలయమైన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నాం.

వీటన్నింటినీ మించి.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా, శిఖరాయమానంగా ఆకాశమంత ఎత్తు ఉండి, మనందరికీ మార్గదర్శనం చేసే మహోన్నత విగ్రహాన్ని ప్రతిష్ఠించుకున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కింది.

దళితుల సంక్షేమం కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేయడం మామూలు విషయం కాదు. గొప్ప ఆశయంతోపాటు మంచి మనసు ఉంటేనే ఇది సాధ్యపడుతుంది. ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా, రాజకీయంగా ఇలా ఏ కోణంలో చూసినప్పటికీ.. దళితుల అభ్యున్నతికి కేసీఆర్ అమిత ప్రాధాన్యం ఇస్తున్నారు. దళితబంధు, డాక్టర్ అంబేద్కర్ విద్యానిధి పథకం, దళితవాడలకు ఉచిత విద్యుత్తు కనెక్షన్లు, ప్రీమెట్రిక్ ఆర్థిక సాయం, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్, ఎస్సీ హాస్టళ్లు, స్వయం ఉపాధికి ఆర్థిక ప్రోత్సాహం, ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఇలా.. దళితుల కోసం తెలంగాణ సర్కారు తీసుకొచ్చిన ప్రతీ పథకం దళిత సోదరుల జీవితాలలో వెలుగులు నింపేవే అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. నందిపేట్ తో పాటు పెర్కిట్ రోడ్డు, మాక్లూర్ వద్ద కూడా దళితుల కోసం ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తున్నామన్నారు.

ఆర్మూర్ రెవెన్యూ డివిజన్, ఆర్మూర్ కు వందపడకల ఆసుపత్రి , 11 బైపాస్ రోడ్లు, సిద్ధులగుట్ట కు రూ.20 కోట్లతో ఘాట్ రోడ్డు ,

ఉమ్మెడ- పంచగూడ బ్రిడ్జ్ , అర్బన్ పార్క్, ఆర్మూరు అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ వంటి ఎన్నో పథకాలు సాధించా. నన్ను మళ్లీ దీవించండి. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు రూ.5 వేలకు, వికలాంగుల పెన్షన్లు రూ.6వేలకు, రైతు బంధు నిధులు ఎకరాకు రూ.10వేల నుంచి రూ.16వేలకు పెరుగుతాయి. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ. 3వేల భృతి వస్తుంది. రూ.400కే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా జరుగుతుంది. రూ.5లక్షల చొప్పున ఇంటింటికి బీమా కేసీఆర్ ధీమా పథకం అమలు కానుంది. కేసీఆర్ పాలనలోనే మనకు న్యాయం జరుగుతుంది. మళ్లీ మన ప్రభుత్వం వస్తేనే మరింత ముందుకు పోతాం. అదే కాంగ్రెస్, బీజేపీ లొస్తే కథ మళ్లీ మొదటికొస్తుంది.

ఆర్మూర్ నియోజకవర్గ దళితులు నా ఆత్మబంధువులు. వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న.

ఎస్ సీ సోదరుల ఆత్మగౌరవం ఉట్టిపడేలా కమ్యూనిటీ హాళ్లు నిర్మించా. అత్యాధునిక హంగులతో ఫంక్షన్ హాళ్లు నిర్మించి శుభకార్యాలకయ్యే ఖర్చు లేకుండా చేశాం. రైతు బంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మీ వంటి అన్ని ప్రభుత్వ పథకాలలో దళితులకు భాగస్వామ్యం ఉంది. నాకు ఏ రాజకీయ నేపథ్యం లేకపోయినా దళితుల అభిమానంతో రెండు సార్లు గెలిచా. మీ కడుపులో తలపెట్టి మళ్లీ నన్ను దీవించండి అని అడుగుతున్న. మీ బిడ్డను ఆశీర్వదించండి.జీవితాంతం మీకండగా నిలుస్తా అని జీవన్ రెడ్డి అర్థించారు. కాగా ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి ని, ఆయన సతీమణి రజితారెడ్డి ని దళిత కుటుంబాల ప్రతినిధులు గజమాలతో ఘనంగా సన్మానించారు.

**- బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి, నవంబర్ 08, సూర్య :కామారెడ్డిలో గెలుద్దాం దేశ చరిత్రలో నిలుద్దామనిబీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. ఒకే సారి రాష్ట్ర ముఖ్యమంత్రిని, పీసీసీ అధ్యక్షుడిని ఓడించే అవకాశం కామారెడ్డి ప్రజలకు వచ్చిందనీ, దేశంలోనే ఎవరికి రాని అవకాశం కామారెడ్డి బీజేపీ కార్యకర్తలకు వచ్చిందని దీన్ని వినియోగించుకొని అందరం కష్ట పడి పని చేసి కామారెడ్డిలో కాషాయ జండా ఎగర వేద్దాం అని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రామారెడ్డి మండలం జగదంబ తండా, స్కూల్ తండా గ్రామాలకు చెందిన 76 మంది కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా బీజేపీ కండువా వేసుకొని బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించేది మేమే

## రేవంత్ రెడ్డి తరపున నామినేషన్ వేసిన షబ్బీర్ అలీ



కామారెడ్డి, నవంబర్ 08, సూర్య : కామారెడ్డి నుంచి సీఎం కేసీఆర్ బరిలో ఉండగా ఆయనకు పోటీగా టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి బరిలో నిల్చున్నారు. కామారెడ్డిలో ఉన్న షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీకి సిద్ధమయ్యారు. బుధవారం రేవంత్ రెడ్డి తరపున మాజీ మంత్రి షబ్బీర్ అలీ మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డితో కలిసి నామినేషన్ వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 10 న రేవంత్ రెడ్డి స్వయంగా కామారెడ్డిలో 3 సెట్లు నామినేషన్స్ దాఖలు చేస్తారని, అదే రోజు కర్ణాటక సీఎం సిద్దరామయ్యతో కలిసి డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బిసి డిక్లరేషన్ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మీ అందరి బిడ్డను .. నన్ను ఆశీర్వదించండి

## .. ఎన్నికల ప్రచారంలో జుక్కల్ అభ్యర్థి హన్మంత్‌షిండే



నిజాంసాగర్, నవంబర్ 08(సూర్య మేజర్‌న్యూస్): జుక్కల్ నియోజకవర్గానికి చెందిన మీ బిడ్డను నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే తన ఎన్నికల ప్రచారంలో ఓటర్లను కోరారు. ఆయన బుధవారం మహ్మద్‌నగర్ మండలంలోని ఆసంపల్లి, నర్వ, గున్కుల్, తుంకిపల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దఫేదర్ రాజుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఇంటింటికి అందుతున్నాయని, తిరిగి సంక్షేమ పథకాలు గ్రామ గ్రామానికి అందాలంటే ప్రజలు తనను ఓటు వేసి ఆశీర్వదించాలని, తనను గెలిపిస్తే జుక్కల్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, ప్రజలు హన్మంత్‌షిండేకు విజయ తిలకం దిద్దుతూ తాము వెంటే ఉంటామని భరోసానిచ్చారు. ఈప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూప్ ద్వారా పిల్లల హాజరు నమోదు చేయాలి

పిట్లం,నవంబర్08,(సూర్య మేజర్ న్యూస్) మండల పరిధిలోని రాంపూర్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత పాఠశాల పరిధిలోని మద్దెలచెరువు,బొల్లక్ పల్లి,బండపల్లి కాంప్లెక్స్ పాఠశాలలను పరిశీలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ గుర్తింపు(ఫేస్ రికాగ్నైజేషన్)యాప్ ద్వారా ఎంత మంది రిజిస్ట్రేషన్ అయ్యారు,ఎంతమంది పిల్లలను ప్రతి రోజు యాప్ ద్వారా పిల్లల హాజరు నమోదు చేస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజూ యాప్ ద్వారా వందశాతం పిల్లల హాజరు నమోదు అయ్యేలా చూడాలని సూచించారు.యూడైస్ లో ఎంత మంది పిల్లలు వున్నారు,పాఠశాలలో నమోదు అయి వున్న పిల్లల సంఖ్య సమానంగా వుండే విధంగా చూసుకోవలి అని సూచించారుఎఫ్1,ఎఫ్2,ఎస్ఎ1మార్కులు ఆన్లైన్ లో నమోదు చేశారా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జ్యోతి లక్ష్మి,రమేష్,బాల్ సింగ్,ఆయా పాఠశాలల సిబ్బంది సుకన్య,గోపాల్,సాయిలు,జ్యోతి, ప్రాంత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపాల్ టాకూర్ తదితరులు పాల్గొన్నారు.





### - కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల

కామారెడ్డి, నవంబర్ 08, సూర్య : కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించేది మేమేనని, తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేసేది మేమేనని, మేమెంతో మాకంతా అనే నినాదంతో ఉన్న బీసీలకు న్యాయం బీజేపీ తోనే సాధ్యమవుతుందని బీజేపీ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు.



కామారెడ్డిలోని ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం బీజేపీ అభ్యర్థిగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల గోసకు కారణమైన కెసిఆర్ ను ఓడించే అవకాశం ఇప్పుడు వచ్చిందని, కావున కామారెడ్డి యువత దీనిని ఉపయోగించుకొని మీ సత్తా చాటాలని అందుకు మీ కుటుంబ సభ్యులను, చుట్టూ పక్కల వాళ్ళను బీజేపీకి ఓటు వేసేలా చూసి బీఆర్ఎస్ ను బొంద పెట్టేలా చూడాలని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉండి మంత్రులకు, ఎమ్మెల్యేలకు సమయం ఇవ్వని కేసీఆర్ కావాలో – కామారెడ్డి లో ఉండి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే రమణ రెడ్డి కావాలో కామారెడ్డి ప్రజలే తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. మేమెంతో మాకంతా అనే నినాదంతో ఉన్న బీసీలకు న్యాయం బీజేపీ తోనే సాధ్యం అని అన్నారు. అదేవిధంగా సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ బీజేపీ నినాదం అని, రైతు సంక్షేమం కోసం బీజేపీ చూస్తే రైతుల భూములు కబ్జా చేసేందుకు బీఆర్ఎస్ చూస్తుందని అన్నారు. కామారెడ్డి భూములు కాపాడుకోవాల్సిన బాధ్యత ఓటర్ల పైనే ఉందని, రామ రాజ్యం కావాలో రాక్షస పాలన కావాలో ప్రజలు తేల్చుకోవాలని, తెలంగాణలో రానున్నది రామ రాజ్యమే అని అన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ

బాన్సువాడ టౌన్, నవంబర్ 08(సూర్య మేజర్‌న్యూస్): కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జీ కాసుల బాలరాజ్ బుధవారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించారు. స్థానిక నాయకులు తెలిపిన వివరాల ప్రకారం బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశించి ఆయన భంగ పడడంతో పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషిచేసిన తనకు కాదని టికెట్ వేరే వారికి కేటాయించడం పట్ల ఆయన అధిష్ఠానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం తన స్వగృహంలో ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. కాగా తనకు టికెట్ దక్కలేదన్న విషయాన్ని పదే పదే గుర్తు చేసుకుంటూ మనస్థాపానికి గురై క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు యత్నించినట్లు ఆయన అనుచరులు తెలిపారు. గమనించిన వారి అనుచరులు



ఆయనను బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏనుగు రవీంధర్‌రెడ్డి



బాన్సువాడ టౌన్, నవంబర్ 08(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏనుగు రవీంధర్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ కేటాయించింది. ఏనుగు రవీంధర్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 2004 సంవత్సరంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం 2008 సంవత్సరంలో జరిగిన ఉప ఎన్నికల్లో, 2018లో జరిగిన ఎన్నికల్లో ఓటమి చవి చూశారు. 2009, 2010 ఉప ఎన్నిక, 2014 ఎన్నికల్లో వరుసగా ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన ఆయన మారిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్‌లో చేరి పార్టీ పెద్దల మెప్పు పొంది ఎట్టకేలకు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ సాధించుకున్నారు.

## సబ్‌రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ దాడి




బాన్సువాడ టౌన్, నవంబర్ 08(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ పట్టణకేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. పాత బాన్సువాడకు చెందిన మహేష్‌కు పాత ఇంటి రిజిస్ట్రేషన్ మోటివేషన్ సర్టిఫికేట్ విషయంలో 15 వేల రూపాయలను సబ్ రిజిస్టర్ సతీష్ మహేష్ వద్ద నుండి డిమాండ్ చేయడంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తూ సబ్ రిజిస్టర్‌కు బుధవారం 9000ల రూపాయలు అందిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సమాచారం అందించిన మహేష్‌ను ఏసీబీ అధికారులు అభినందించారు.

### బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం



బాన్సువాడ టౌన్, నవంబర్ 08(సూర్య మేజర్న్యూస్): బాన్సువాడ మండలంలోని ఇబ్రాహీంపేట్ గ్రామంలో గ్రామ సర్పంచు మాలెపు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోచారం శ్రీనివాస్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్టు, ఆసరా పెన్షన్లు, అమ్మ ఒడి, దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు తదితర సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పోచారం శ్రీనివాస్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ అధ్యక్షుడు దేవారం నారాయణరెడ్డి, నాయకులు బస్వారెడ్డి, సంగయ్య, చాకలి సాయిలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద పోలీసు బాస్పై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు?

బిచ్కుంద, నవంబర్ 08(సూర్య మేజర్న్యూస్): బిచ్కుంద పోలీసు బాస్పై బిచ్కుంద మండల ప్రజలు, రాజకీయ నాయకులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్కు ఫిర్యాదు చేసినట్లు విశ్వాసనీయ సమాచారం ఉంది. బిచ్కుంద మండలంలో ఆయా గ్రామాలలో బెల్టుషాపులలో బిచ్కుంద పోలీసు బాస్, సిబ్బంది తనిఖీలు చేసినా మధ్యం సీజ్ చేయకుండా కొంత మధ్యాన్ని సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శించి దుకాణాల యజమానుల వద్ద డబ్బులు తీసుకుని కేసులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఎన్నికల కమిషనర్ ఎన్నికల కోడ్ అమలు చేశారు. ఎన్నికల నిబంధనలు సదరు పోలీసు బాస్ పట్టించుకోకుండా డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని ఇసుక ట్రాక్టర్ల యజమానుల వద్ద ప్రతీ నెల ఒక ట్రాక్టర్కు రూ 10 వేలు తీసుకుంటున్నట్లు యజమానులు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. తెలంగాణలో ఎన్నికల కోడ్ బలంగా అమలవుతున్నప్పటికి జుక్కల్ నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ను అధికారులు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీల ప్రచారంలో సాయంత్రం 5 గం.ల తర్వాత ప్రచారం ముగించాలన్న నిబంధన ఉన్నప్పటికి సదరు పోలీసు అధికారి ప్రచారాలపై నిఘా పెట్టకపోవడంతో ప్రతిపక్షపార్టీలు పోలీసుబాస్పై ఎన్నికల కమిషనర్కు ఫిర్యాదు చేసేందుకు సిద్దమవుతున్నారు. పోలీసుబాస్ ఒంటెద్దు పోకడ ప్రదర్శిస్తూ గ్రామాలలో పోలీసు సిబ్బందిచే బెల్టుషాపులు తనిఖీ చేసి అందులో ఉన్న మధ్యం సీసాలను సిబ్బంది స్వంతానికి వాడుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక ట్రాక్టర్లపై ప్రత్యేక నిఘా పెట్టి యజమానులను పిలిపించుకుని డబ్బుల వసూళ్ళకు ప్రణాళిక రూపొందిస్తున్నా పోలీసు బాస్పై ఎన్నికల కమిషనర్ విచారణ చేపట్టి, పోలీసు బాస్ను బిచ్కుంద నుండి తప్పించాలని మండల వాసులు కోరుతున్నారు. బిచ్కుంద మండలంలో శాంతిభద్రతలు అదుపులో లేకపోవడంతో ఎన్నికల సమయంలో అక్కడక్కడా గొడవలకు దారితీసిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఇటీవల గురుకుల పాఠశాలలో విద్యార్థిని అనుమానస్పద స్థితిలో చనిపోయిన ఘటనపై పోలీసు విచారణ నీరుగారుతుందని పలువురు రాజకీయ పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

### బీఆర్ఎస్కు జై కొడుతున్న ప్రజలు

బిచ్కుంధ, నవంబర్ 08(సూర్య మేజర్న్యూస్): జుక్కల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హన్మంత్షిండే చేసిన అభివృద్దిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బిచ్కుంద ఎంపీపీ అశోక్పటేల్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని గుండెకల్లూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఏ గ్రామంలో చూసినా సీసీరోడ్లు, స్మశానవాటికలు, రైతువేదికలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచు సంగీత, మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రావ్, జడ్పీటీసీ భారతిరాజు, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగనాథ్పటేల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే ప్రతీ మహిళ ఖాతాలో 2500 జమ చెస్తాం ...





### కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

భీమ్గల్ , నవంబర్ 8 (సూర్య న్యూస్)భీమ్గల్ మండలం పురానిపెట్, బెజ్జొర, చేంగల్ మరియు వెల్పుర్ మండలం మోతె గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులు పండించే వరి పంటకు ప్రతీ క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని తెలిపారు.గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 200యూనిట్ల విద్యుత్ అందిస్తామని తెలిపారు.
మంత్రి ప్రశాంత్ రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టిపీడిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండ నియోజకవర్గంలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుందని మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తామని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 అందిస్తామని తెలిపారు.వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పింఛను 4000 రూపాయలు అందిస్తామని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం మరియు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం అందిస్తామని తెలిపారు.
ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అందిస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు.టిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని వందల కోట్ల రూపాయల అవినీతిని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ప్రభుత్వం చేసిందని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# జిల్లాలో నేడు 25 నామినేషన్లు దాఖలు




నిజామాబాద్, నవంబర్ 08 (సూర్య న్యూస్): రాష్ట్ర శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి బుధవారం రోజున 25 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఆర్మూర్ సెగ్మెంట్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా నారాయణపేట రాజేష్, బీజేపీ అభ్యర్థిగా పైడి రాకేష్ నామినేషన్లను సమర్పించారు. బోధన్ సెగ్మెంట్ నుండి వి.మోహన్ రెడ్డి(బీజేపీ), పి.గోపి కిషన్(శివసేన), ఎండి.యూసుఫ్ (స్వతంత్ర), సయ్యద్ అస్గర్ (స్వతంత్ర), పి.రజితవాణి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), మోసిన్ (ఎం-సీపీఐ), బాన్సువాడ సెగ్మెంట్ నుండి కూనింటి రామ్ (స్వతంత్ర), కాసుల రోహిత్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), కాసుల బాలరాజ్ (కాంగ్రెస్), యెండల లక్ష్మీనారాయణ (బీజేపీ), డి.సుభాష్ (స్వతంత్ర), షేక్ గౌస్ (స్వతంత్ర), గోపాల్ (ఎం-సీపీఐ), తోట శ్రీకాంత్(ధర్మ సమాజ్ పార్టీ) నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి మౌలానా ఖాన్ (స్వతంత్ర), ఎండి.జహీరుద్దీన్ (ఎంబీటీ), లక్క అశోక్ (ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ), ధన్ పాల్ సూర్యనారాయణ (బీజేపీ), ఫజల్ క్రీం (కాంగ్రెస్) నామినేషన్లను దాఖలు చేశారు. నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ నుండి గుగులోత్ బాలరాజు (స్వతంత్ర), బీ.బీ.నాయక్ (స్వతంత్ర) అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించారు. బాల్కొండ నియోజకవర్గం నుండి ఏలేటి అన్నపూర్ణ (బీజేపీ), పల్లికొండ నర్సయ్య (బీఎస్పీ) అభ్యర్థులుగా నామినేషన్ వేశారు.

కాగా, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయిన నాటి నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 62 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆర్మూర్ సెగ్మెంట్ నుండి నేటి వరకు 8 నామినేషన్లు దాఖలు కాగా, బోధన్ సెగ్మెంట్ లో 12 , బాన్సువాడలో 14 , నిజామాబాద్ అర్బన్ లో 15 , నిజామాబాద్ రూరల్ లో 8 , బాల్కొండ నియోజకవర్గంలో 5 నామినేషన్లు దాఖలయ్యాయి.

## జిల్లావ్యాప్తంగా బుధవారం 36 నామినేషన్లు దాఖలు

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి, నవంబర్ 08, సూర్య :కామారెడ్డి జిల్లావ్యాప్తంగా బుధవారం 36 నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కామారెడ్డి నియోజక వర్గంలో ఇద్దరు అభ్యర్థులు రెండు సెట్ల చొప్పున నామినేషన్లు దాఖలు చేయగా, మరో 12 మంది అభ్యర్థులు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎలారెడ్డి నియోజకవర్గం నుండి ఆరుగురు ఒక్కో నామినేషన్ దాఖలు చేశారని అన్నారు. జుక్కల్ నియోజక వేఉర్గం నుండి ఒక అభ్యర్థి 3 నామినేషన్లు, ఇద్దరు అభ్యర్థులు రెండు సెట్ల నామినేషన్లు వేయగా మరో 7 గురు ఒక్కో సెట్ బీచొప్పున నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ వివరించారు. కామారెడ్డి నియోజక వర్గంలో రాజ్యాధికార పార్టీ నుండి పంపారు నరసింహ నరేందర్ రెండు సెట్లు, బిజెపి నుండి కాటిపల్లి వెంకటరమణ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని అన్నారు. కాగా బహుజన సమాజ్ పార్టీ నుండి ఊద్దవార్ సురేష్ గౌడ్,, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి అనుముల రేవంత్ రెడ్డి, అలియాన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ నుండి లింగాల ముత్యం, ఫంబహుజన లెఫ్ట్ పార్టీ నుండి సిద్దిరాములు సిరిగద్ద ఒక్కో నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా బొడసు నరసింహులు, అర్రోళ్ల నరేష్, చిందం మల్లయ్య, నీల నాగరాజు, ఆకుల హరీష్, చెవుల పరశురాములు, దొడ్లే రాజేందర్, బుట్టెమ్ గారి మాధవ రెడ్డి ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. జుక్కల్ నియోజక వర్గం లో బీజీపీ అభ్యర్థి టి.అరుణతార మూడు సెట్లు, భారతీయ రాష్ట్ర సమితి నుండి హనుమంత్ షిండే రెండు సెట్లు, బి.ఆర్.ఎస్. నుండి శోభావతి షిండే రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.బహుజన్ భారత్ పార్టీ నుండి బాబు ఆర్. ధర్మ సమాజ్ పార్టీ నుండి భూమయ్య పనగంటి వారి, ఇండియా ప్రజాబంధు పార్టీ నుండి గ్గ రాజు, తెలంగాణ రాజ్య సమితి నుండి బొగుడమీద సాయిలు , స్వతంత్ర అభ్యర్థులుగా గంగారాం, గైని ప్రేమ్ కుమార్, గైక్వాడ్ ప్రకాష్ లు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎల్లారెడీ నియోజకా వర్గం నుండి బహుజన సమాజ్ పార్టీ నుండి శ్రేమతి జామున రత్ల , ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అమర్ సింగ్ భమన్ , ధర్మ సమాజ్ పార్టీ నుండి శామ్ బుగళ్ళ లక్ష్మయ్య , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి కె. మదన్ మోహన్ రావు తో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా నేనావత్ బాధ్య నాయక్, బంతిలాల్ మాంజ ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ పాటిల్ తెలిపారు.

# ఇందూరు ప్రజల కు సేవచేయడానికే వస్తున్నానను





## బిజెపి అభ్యర్థిదన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, నవంబర్ 8 (సూర్యా న్యూస్) నిజామాబాదు నగరం లో వుంది బుధవారం చౌరస్తా శివాజీ విగ్రహం నుంచి భారీ ర్యాలీ తో బిజెపి అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ నామినేషన్ వేశారు .. ఈ ర్యాలీలో సుమారు 10000వేల పై చిలుకు ప్రజానీకం పాల్గొన్నారు.ఎటు చుసిన కాషాయపు జెండా ల ఇందూరు నగరం పులకరించింది .ఈ సందర్బంగా బిజెపి అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నా నామినేషన్ ర్యాలీ కి ఇంత పెద్ద ఎత్తున ప్రజలు రావడం ఆనందగా ఉందన్నారు .ఈ ర్యాలీ చూశాక మిగితా అభ్యర్థులకు మైండ్ బ్లక్ అవుతాది అన్నారు .నగరాన్ని అవినీతి మాయం చేసి అభివృద్ధి చేసిన అని చెప్పుకొనే నాయకుల కు ఇంటికి పంపిచ్చానున్నురు అని అన్నారు .బొడ్డెమ్మ చెరువు %దీ=ా% అభ్యర్థి కి మీని ఎటిఎం అన్నారు కాంగ్రెస్, %దీ=ా% అభ్యర్తులు నాన్ లోకల్ నేను పక్క లోకల్ అన్నారు. ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారు అని అనడానికి సాక్ష్యమే ఈ ర్యాలీ అన్నారు నేను నా ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమలు చేస్తూ నిత్యం ప్రజల్లో తిరిగేవాడిని అని అన్నారు .వాళ్ళ లాగా టూరిస్ట్ లీడర్ కాదన్నారు వాళ్ళ ఇద్దరికి ప్రజలు సరైన జవాబు చేస్తారు అని అన్నారు. బిజెపి అభ్యర్థి గా నన్ను ఆశీర్వదించండి అన్నారు ఇంకా ఎన్నో సేవ కార్యక్రమాలు కొనసాగుతాయి . కేంద్రం లో మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడు అన్నారు నిరంతరం పేదల బడుగుల గురించి ఆలోచించే నాయకుడు మోదీ అన్నారు ఒక్క సారి బిజెపి ప్రభుత్వనికి మద్దతు ఇచ్చి నన్ను ఆకాండ మెజార్టీ తో గెలిపించాలని భారీ ఎత్తున ప్రజలు రావడం జరిగింది. రోడ్డు మీద మహిళా సోదరీమణులు మంగళ హరితి లతో స్వాగతం పలికిరు నెహ్రు పార్క్ లో భారీ గజమాల తో యువకులు స్వాగతం పలికారు అన్నారు ఈ కార్యక్రమం లో మహారాష్ట్ర %మీూా% రాజేష్ పడివి, జిల్లా అధ్యక్షులు బస్వా లక్ష్మి నరసయ్య, ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు న్యాలం రాజు, పోతంకర్ లక్ష్మి నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం,జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, వెంకటేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంటు రాము పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, మాస్టర్ శంకర్, ఎర్రం సుదీర్, బూరుగుల ఇందిరా వినోద్,సుక్క మధు,పంచారెడ్డి లావణ్య,ఇప్పకాయల సుమిత్ర కిషోర్,ఇల్లేందుల మమతా ప్రభాకర్,చందుపట్ల వనిత శ్రీనివాస్, మెట్టు విజయ్, బంటు వైష్ణవి,మీసాల సవిత శ్రీనివాస్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, పుట్ట వీరేందర్, రోషన్ లాల్ బోర బిజెపి నాయకులు కార్యకర్తలు, ఇందూరు ప్రజలు పాల్గొన్నారు

## వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీతో చేరిక...



ఇందూరు, నవంబర్ 8 (సూర్య న్యూస్)మాక్లుర్ మండలం లోని మదనపల్లి తాండ వారు భీమ్ సింగ్ నాయక్,మూడ్ గంగారం నాయక్ ఆధ్వర్యంలో సుమారుగా 50 మంది బి.ఆర్.ఎస్. పార్టీ నుండి వినయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నియోజకవర్గం మొత్తం పెద్ద మొత్తం లో నాయకులు స్వచ్ఛందంగా నా ఆధ్వర్యంలో చేరుతున్నారని, ఈ సారి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయం అని అన్నారు. చేరిన వారు లక్ష్మణ్ నాయక్ రాములు దినేష్ రామకృష్ణ మహిపాల్ కళ్యాణ్ నరేష్ సేవ ప్రకాష్ తరుణ్ సంతోష్ మోహన్ గోవింద అరవింద్ ఉషన్ మైపాల్ ముంచి బంతిలాల్ రాములు పీరియన్ బాబు శ్రీను నార్య గన్ని కిరణ్ రంజిత్ తుక్య బీరు కళ్యాణ్ పాండు లు చేరడం జరిగింది.

## బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు



రాజంపేట నవంబర్ 8 సూర్య న్యూస్ రాజంపేట మండలంలోని శివాయిపల్లికి చెందిన 30 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు బలవంతరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆయనవివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కామారెడ్డిలో గురువారం భారీ బహిరంగ సభకు రాజంపేట మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రతి ఒక్కరు విని ఆయన భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత అందరికీ తెలిపారు.



## ఎల్లారెడ్డిపల్లి లో బీఆర్ఎస్ జోరుగా ప్రచారం.

రాజంపేట నవంబర్ 8 సూర్య న్యూస్ రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ గత పది సంవత్సరాలు చేసిన అభివృద్ధి పనులు రాబోయే కాలంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అవగాహన కలుపుతూ జాజుల సురేందర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి అవుతుంది అదేవిధంగా కాంగ్రెస్ బిజెపి పార్టీలకు డిపాజిట్ లేకుండా చూడాలని గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## బిగాల గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేసిన నాయకులు





నిజామాబాద్ టౌన్, నవంబర్ 08( సూర్యా న్యూస్)నిజామాబాద్ నగరం లోని అన్ని డివిజన్ లలో ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు,డివిజన్ ఇంచార్జ్ లు, కార్యకర్తలుబి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం నిజామాబాద్ నగరంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, నాయకులు ప్రచారం నిర్వహించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యం లో బి.ఆర్.ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు ఎమ్మెల్యే గణేష్ బిగాల గారి నాయకత్వంలో నిజామాబాద్ నగరం జరిగిన అభివృద్ధి ని ప్రజలకు వివరించి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన నాయకులు...



ఇందూరు, నవంబర్ 08 (సూర్య న్యూస్)మాక్లుర్ మండలం లోని గంగరమంద గ్రామం లోని కాంగ్రెస్ నాయకులు అంజయ్య రవీందర్ ఆధ్వర్యంలో సుమారుగా 40 మంది బి.ఆర్.ఎస్. పార్టీ నుండి వినయ్ అన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నియోజకవర్గం మొత్తం పెద్ద మొత్తం లో నాయకులు స్వచ్ఛందంగా నా ఆధ్వర్యంలో చేరుతున్నారని, ఈ సారి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయం అని అన్నారు. చేరిన వారు గంగొని లింగేశ్వర్, గంగోని సాయి కుమార్, గంగొనీ అభినవ్,సూర్య కిరణ్, మాయవర్ శివ కుమార్,ఏళ్లుల్ల మజ్ను, గంగోని వసంత్,సరికెల గంగారాం, ఏళ్ళుల్ల ఎర్రన్న,ఏళ్లుళ్ళ కిషన్,ఏళ్లుళ్ల పోశెట్టీ, మయావర్ అంజయ్య, గంగొనే లక్ష్మణ్,అభి, ఒడ్డేటీ భూమయ్య,గంగోనే నవీన్,దవుత్ శ్రీనివాస్,సరికేల శంకర్,అనుము ్ణనేశ్వర్,హరీష్ గౌడ్, అభిలాష్ గౌడ్,శ్రీకాంత్,గోనె ప్రవీణ్,మయవర్ రాజ శేఖర్, న్యాకే బుమన్న లు జాయిన్ అయ్యారు.